ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

యువజన అభ్యుధయం, పర్యాటక మరియు సాంస్కృతిక (క్రీడలు & యువజన సర్వీసులు) శాఖ - నేషనల్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ కోడ్ అఫ్ ఇండియా, 2011 (ఎన్.యస్.డి.సి.ఐ) అమలు - అన్ని రాష్ట్ర స్థాయి క్రీడా సంఘాలు - స్పోర్ట్స్ కోడ్ మార్గదర్శకాలు / నియమాలు - సూచనలు - జారీ

యువజన అభ్యుధయం, పర్యాటక మరియు సాంస్కృతిక (క్రీడలు & యువజన సర్వీసులు) శాఖ

జి.ఓఆర్.టి.సంఖ్య: 490, **తేదీ: 20.12.2018.**

పరిశీలించండి:

1. కేంద్ర మంత్రివర్యులు, (రాష్ట్ర) యూత్ ఎఫైర్స్ & స్పోర్ట్స్, భారత ప్రభుత్వం న్యూఢిల్లీ వారి నుండి లేఖ నెం.8-13/2012-యస్.పి. III/251 తేది: 04.05.2018. మరియు ముఖ్యమంత్రి వారి అదనపు కార్యదర్శి (వి.ఆర్), వారి నోట్ నెం.377 తేది: 23.05.2018. తో సహా.
2. వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, విజయవాడ, వారి లేఖ నెం.శాప్/ ఏ&యస్.యస్/ ఎన్.యస్.డి.సి /676/2018, తేది: 16.11.2018.

* * *

ఉ త్త ర్వు :

పైన పేర్కొన్న 1వ సూచిక నందు, భారత ప్రభుత్వం 2011 లో నేషనల్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ కోడ్ ఆఫ్ ఇండియా (ఎన్.ఎస్.డి.సి.ఐ) ను విడుదల చేసినది. (https://yas.nic.in) / స్పోర్ట్స్ / నేషనల్ –స్పోర్ట్స్-డెవలప్-కోడ్-ఇండియా-2011). జాతీయ క్రీడా స్ఫూర్తిలో ఇతర విషయములోతో పాటు, నేషనల్ ఫెడరేషన్స్ మరియు నేషనల్ ఒలింపిక్ అసోసియేషన్ (నేషనల్ ఫెడరేషన్స్) యొక్క ఆఫీస్ బేరర్స్ వయసు మరియు పదవీ కాలంతో సహా, క్రీడా ఫెడరేషన్ల నిర్వహణలో మంచి పాలన మరియు పారదర్శకతపై సూచనలు ఉన్నాయి. స్పోర్ట్స్ కోడ్ లో సూచించిన కనీస ప్రమాణాలు మరియు షరతులు భారత ఒలింపిక్ అసోసియేషన్ ("IOA") అలాగే అన్ని నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ లకు వర్తిస్తాయి. ఈ మార్గదర్శకాలు/నిబంధనల పైన ఢిల్లీ హైకోర్టులో భారతీయ ఒలింపిక్ అసోసియేషన్ వేసిన డబ్ల్యూ.పి. నెం 2310/2012 పై ఢిల్లీ హైకోర్టు, 09.05.2014 తేదీన ఇచ్చిన తీర్పు / ఉత్తర్వులను స్పష్టం చేసి సదరు అర్జీని కొట్టివేయడమైనది. క్రీడా సంఘములకు 10 సూచనలను నిర్దేశించడమైనది. దీని ప్రకారం, స్పోర్ట్స్ కోడ్ యొక్క నిబంధనలు అన్ని జాతీయ స్థాయి క్రీడా సంఘాలు / సమాఖ్యల మీద అమలు చేయబడతాయి. పైన తెలిపిన విధంగా క్రీడా సంఘాల సుపరిపాలన మరియు పారదర్శకతకై కొన్ని నియమ నిబంధనలను అనుబంధ పత్రములో పొందుపరచడమైనది.

2) పైన పేర్కొన్న 2వ సూచిక నందు, వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, విజయవాడ వారు, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, రాష్ట్ర క్రీడా పోటీలు మరియు జట్ల ఎంపిక కోసం పరిశీలకుల నియామకం కోసం ఏర్పాటు చేసిన అధికారుల జాబితాను రాష్ట్ర క్రీడా సంఘాలకు

తెలుపడమైనది. (డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, జాయింట్ కలెక్టర్- II మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జిల్లా పరిషత్).

వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ, విజయవాడ వారి అధ్యక్షతన మరియు చైర్మన్ శాప్ వారి సమక్షములో, పై అంశాలన్నింటిపై తేది:15.11.2018 న కాన్ఫరెన్స్ హాల్, సబ్ కలెక్టర్ కార్యాలయం, విజయవాడ, నందు 45 మంది వివిధ రాష్ట్ర క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులతో జాగృతి కార్యక్రమం జరుపడమైనది. ఈ క్రింది అంశాలపై ఎక్కువమంది సభ్యులు సందేహాలను లేవనెత్తారు.

ఎ) అన్ని రాష్ట్ర క్రీడా సంఘాలు నేషనల్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ కోడ్ ను రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలలో అమలు చేయడానికి అంగీకరించుతు, సదరు అమలు కోసం తేది:31.03.2019 వరకు చివరి తేదీని పొడిగించాలని కోరడం జరిగినది.

బి) అంకుర స్థాయిలో ప్రతిభావంతులను గుర్తించే ఆవకాశము మరియు అభివృద్ధి చేయడము పి.ఈ.టి లు/పి.డి లదే కావున, పి.ఈ.టి.లు/పి.డి.లను, జిల్లా స్థాయి క్రీడల సంఘములలో సభ్యులుగా ఎన్నుకోబడుటకు / కొనసాగించటానికి అనుమతి కోరడమైనది.

సి) ఎన్.యస్.డి.సి.ఐ లో లేని కారణంగా, తేది:12.10.2018 నాటి ప్రభుత్వ లేఖలో ప్రతిపాదించబడిన ఎంపానెల్డ్ పరిశీలకుల నియామకమును మొత్తం సభ్యులు వ్యతిరేకించారు.

డి) సభ్యుల పదవీకాలము యొక్క గణన తేదిపై సభ్యులు వివరణను కోరడమైనది. అనగా గణనను జూన్, 2014 నుండి లేదా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసోసియేషన్ ఏర్పడిన తేది లేదా ఎన్.యస్.డి.సి. అమలు చేసిన తేదీ.

ఇ) చెల్లింపులు ఆపివేయబడిన టోర్నమెంట్ నిర్వహణ ఖర్చు/కోచింగ్ క్యాంప్ ఖర్చు/ రాష్ట్ర క్రీడా జట్టులు జాతీయ స్థాయిలో పాల్గొనుటకు అయిన ఖర్చును విడుదల చేయాలని అందరు సభ్యులు కోరారు.

3) ఇంకా, అన్ని రాష్ట్ర క్రీడా సంఘాలు, గతంలో రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లకు క్రీడా జట్ల ఎంపికలకు శాప్ పరిశీలకుని నియామకంలో అవలంబించిన ప్రకారం పరిశీలకులను నియమించవలసినదిగా అభ్యర్థించి ఉన్నారని వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ, విజయవాడ వారు తెలుపుతూ, ఈ విషయముగా తగు ఆజ్ఞలను జారి చేయుటకు ప్రభుత్వమును అభ్యర్థించి ఉన్నారు.

భారత ప్రభుత్వం నేషనల్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ కోడ్ అఫ్ ఇండియాను 2011 సంవత్సరంలోనే అమలులోకి తీసుకురావడమైనది. దీనిపై పార్లమెంట్ లోను, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియాలోను చర్చలు జరగడమైనది. క్రీడా సంఘాల సభ్యులు రెండు లేక మూడు దశాబ్దముల కాలముగా అధికారములో ఉన్న కారణముగా, నిధుల వినియోగంలో అనేక అభియోగములు మోపబడినవి. అన్ని క్రీడా సంఘములు తమ ఎంపికల కమిటీలలో తమ ఇష్టానుసారంగా వారి సంఘ సభ్యులను, పి.ఈ.టి. లను, పి.డి. లను ఎటువంటి జవాబుదారీతనం నిర్దేశించకుండా నియమించుకోవడం వలన ప్రతి సంవత్సరము అనేక ఫిర్యాదులు ఉత్పన్నమవుతున్నాయి. కావున క్రీడా సంఘములలో ఎన్నుకోబడు సభ్యుల కాల పరిమితిని నేషనల్ కోడ్ ప్రకారము నిర్దేశించుట తప్పనిసరి. కోడ్ లో తీసుకువచ్చిన సంస్కరణల అవసరం అతిశయోక్తి కాదు.

4) పైన పేర్కొన్న ప్రతిపాదనలను జాగ్రత్తగా పరిశీలించిన పిదప, వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, విజయవాడ వారికి ఈ క్రింది ఆజ్ఞలను జారీ చేయడమైనది.

అ). ఇందు వెంట జత చేయబడిన భారత ప్రభుత్వ నేషనల్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ కోడ్ లోని నియమ నిబంధనలను అమలు చేయవలసిందిగా వైస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థను ఆదేశించడమైనది.

ఆ). రాష్ట్ర క్రీడా సంఘముల మరియు రాష్ట్ర ఒలింపిక్ సంఘము కాలపరిమితి గణాంక తేదిని రాష్ట్ర అవతరణ తేదిగా నిర్ణయించడమైనది. ఇప్పటికే క్రీడా సంఘములలో సభ్యులుగా ఉన్నవారు తేది: 31.12.2018 వరకు కొనసాగవచ్చును.

ఇ). అన్ని రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి క్రీడా సంఘములు మరియు రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి ఒలింపిక్ సంఘములు క్రీడా కోడ్ ను అమలుచేస్తూ తేది: 31.12.2018 లోగా ఎన్నికలను పుర్తిచేయవలెను.

ఈ). పి.ఈ.టి /పి.యల్.టి మరియు పి.డి (ఫిజికల్ డైరెక్టర్) లు ప్రభుత్వ సేవకులు కావున భాద్యతాయుతంగా ఉండట మరియు ఎన్నికలలో పాల్గొనుటకు మరియు క్రీడా జట్ల ఎంపికల కమిటీలలో సభ్యులుగా ఉండుటకు ముందస్తు అనుమతిని వారి యొక్క ఉన్నత శాఖాధికారుల (ఉన్నత విద్యా మరియు పాఠశాల విద్యా శాఖలు) నుండి పొందటము తప్పనిసరి.

5). రాష్ట్ర క్రీడా సంఘములు తేది: 31.12.2018 లోపు తమ ఎన్నికలను నేషనల్ కోడ్ నియమావళి ప్రకారం జరుపలేకున్నను, వారి వారి అర్హతలకు అనుగుణంగా తేది: 31.12.2018 మునుపుకు సంభందించిన నిధులను విడుదల చేయుటకు వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ వారికి అనుమతి ఇవ్వడమైనది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ వారి ఆదేశముల మేరకు మరియు వారి పేరు మీదుగా జారి చేయడమైనది).

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (పూ.అ.భా)

ప్రతి:-
వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ,
ఐ.జి.యం.సి. స్టేడియం, విజయవాడ వారికి.

నకలుప్రతి:-
1. గౌరవ కేంద్ర మంత్రివర్యులు (రాష్ట్ర)(ఐ.సి), యువజన, క్రీడలు, సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం న్యూఢిల్లీ వారి వ్యక్తిగత కార్యదర్శి వారికి,
2. వ్యక్తిగత కార్యదర్శి, గౌరవనీయ ముఖ్యమంత్రి గారి అదనపు కార్యదర్శి వారికి,
3. గౌరవనీయ మంత్రివర్యులు, క్రీడలు మరియు యువజన సర్వీసులు గారి వ్యక్తిగత కార్యదర్శి వారికి,
4. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, ఉన్నత విద్యాశాఖ వారికి,
5. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, పాఠశాల విద్యాశాఖ వారికి,
6. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి వ్యక్తిగత కార్యదర్శి వారికి,
7. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (యువజన & క్రీడలు) గారి వ్యక్తిగత కార్యదర్శి వారికి,
8. వి.డి ప్రతి / స్టాక్ ఫైల్.

//ఉత్తర్వుల మేరకు జారీచేయడమైనది//

విభాగాధికారి

అనుబంధం

(జి.ఓ. ఆర్.టి.నెం. 490, యువజన అభ్యుధయం, పర్యాటక మరియు సాంస్కృతిక (క్రీడలు & యువజన సర్వీసులు) శాఖ తేది: 20.12.2018 కు అనుబంధం)

జాతీయ క్రీడాభివృద్ధి స్మృతిలో ఇతర విషయములతో పాటు క్రీడా సుపరిపాలన క్రీడా సమాఖ్యల సంఘముల నిర్వహణలొ పారదర్శకత, జాతీయ క్రీడా సమాఖ్యలు, భారతీయ ఒలింపిక్ సంఘముల సభ్యుల వయో పరిమితి మొదలగు విషయములు ఉన్నవి. జాతీయ క్రీడా స్మృతిలో పేర్కొన్న కనీస విధాయకమైన ప్రమాణాలు భారతీయ ఒలింపిక్ సంఘమునకు ఇతర జాతీయ క్రీడా ఫెడరేషన్ లకు కూడా వర్తించుచూ ఈ క్రీడా స్మృతి నియమ నిబంధనలు అన్ని జాతీయస్థాయి క్రీడా సంఘములు, క్రీడా సమాఖ్యలు విధిగా పాటించవలెను. క్రీడా సమాఖ్యలు, క్రీడా సంఘముల యొక్క సుపరిపాలన నిర్వహణ పారదర్శకతలను పెంపొందించుటకై జాతీయ క్రీడాభివృద్ధి స్మృతిలో తెల్పిన కొన్ని అంశములను క్రింద పేర్కొనడమైనది.

I. క్రీడా సమాఖ్య ఒక స్వచ్ఛంధ రిజిష్టర్డ్ సంస్థగా చట్టపరమైన హోదా కలిగి వుండాలి. ఇది వ్యక్తి యాజమాన్య సంస్థగా గాని, భాగస్వామ్య సంస్థగా గాని వుండకూడదు. ఇది సంబంధిత క్రీడా విభాగము యొక్క అభివృద్ధికై మాత్రమే ఏర్పాటు కాబడివుండవలెను.

II. ప్రత్యేకంగా కార్యాలయ బేరర్ల ఎంపిక, జనరల్ బాడీ యొక్క నిజమైన ప్రతినిధి పాత్ర, ఆటగాళ్ల ప్రయోజనం, ఆట యొక్క ప్రమోషన్, నిర్వహణ మరియు ఆడిట్ ఖాతాల తనిఖీ , అవిశ్వాస తీర్మానాలు మొదలైన వాటిపై ఫెడరేషన్ లో సమగ్ర పదాలతో కూడిన రాజ్యాంగం కలిగి ఉండాలి.

III. ఫెడరేషన్ మూడు సంవత్సరాలకు పైగా చురుకుగా పని చేసి ఉండాలి.

IV. అధ్యక్షుడు, కార్యదర్శి & కోశాధికారి, క్రీడా కోడ్ ప్రకారం భారత ఒలింపిక్ అసోసియేషన్ మినహా మిగిలిన నేషనల్ ఫెడరేషన్ల యొక్క ఏ కార్యాలయంలోను ఏకకాలంలో కార్యాలయాన్ని కలిగి ఉండకూడదు. అధ్యక్షుడు, కార్యదర్శి & కోశాధికారి వయస్సు మరియు పదవీకాల ఆంక్షలు క్రింది విధంగా ఉన్నాయి.

   ఎ. అధ్యక్షుడు పదవీ విరమణ లేకుండా లేదా పదవీ విరమణతో మూడు పర్యాయాలు కొనసాగవచ్చును.

   బి. కార్యదర్శి & కోశాధికారి వరుసగా రెండు పర్యాయాలు పదవిని చేపట్టవచ్చును, దాని తర్వాత నాలుగు సంవత్సరాల వ్యవధి తరువాత తిరిగి ఎన్నికలలో పాల్గొనవచ్చును.

   సి. ఈ ముగ్గురు 70 ఏళ్ళ వయసులో పదవీ విరమణ పొందుతారు.

V. ప్రభుత్వం యొక్క ముందస్తు మంజూరుతో తప్ప, ఎటువంటి ప్రభుత్వ సేవకుడు ఫెడరేషన్ ల లోని ఏ పదవికి ఎన్నికకు మరియు ఏ సభ్యుని కొరకై ప్రచారమునకు అర్హులు కారు. ప్రభుత్వ అనుమతి పొందిన ఏ ప్రభుత్వ సేవకుడైన ఫెడరేషన్ లో ఎన్నికైన సభ్యుడుగా ఒక పర్యాయము గాని, 4 సంవత్సరములు గాని (ఏది తక్కువ అయితే) కొనసాగవచ్చును.

VI. క్రీడా మంత్రిత్వ శాఖలో గాని, దానికి సంబంధించిన అనుబంధ సంస్థలలో గాని పని చేయు ఏ స్థాయి ఉద్యోగి అయిన క్రీడా ఫెడరేషన్ లో ఎటువంటి సభ్యుడిగా కుడా ఎన్నికకాబడుటకు అనర్హులు.

VII. ఫెడరేషన్ / అసోసియేషన్ లలో కనీసం 2/3 వంతు యూనిట్లు అనుబంధాన్ని కలిగి ఉండాలి. (భారతదేశంలోని మొత్తం రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలు).

VIII. కనీసం 50% జిల్లా స్థాయి క్రీడా సంఘములు కల్గినటువంటి రాష్ట్ర క్రీడా సంఘమును, రాష్ట్రము నుండి ఒక సంఘమును మాత్రమే క్రీడా ఫెడరేషన్ కు అనుబంధమును కల్పించబడును.

IX. పదవీకాల ఆధారంగా సంబంధిత క్రీడకు సంబంధించిన అత్యుత్తమ క్రీడాకారులను ఆయా క్రీడా ఫెడరేషన్ లలో సభ్యులుగా చేర్చుకోవలెను.

X. అన్ని క్రీడా ఫెడరేషన్ లు కోడ్ లోని నియమ నిబంధనలు పాటించడమే కాకుండా యాంటి-డోపింగ్ కోడ్, తప్పుడు వయోధ్రువీకరణ నివారణ, జాతీయ జట్టు ఎంపిక కోసం పౌరసత్వ ప్రమాణాలు, లైంగిక వేధింపుల నివారణ, మొదలైన వాటికి అన్ని పరిస్థితులకు జాతీయ సమాఖ్య కట్టుబడి ఉండాలి.

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (పూ.అ.భా)